పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- పెద్దాపూర్ గురుకుల పాఠశాల పరిశీలన

ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 20: రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో ఏదో ఒకచోట పలు కారణాలతో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం పరిపాటిగా మారిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. రెండు రోజుల్లో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురైన పెద్దాపూర్ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులు నిద్రించిన గది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల అస్వస్థతకు గల కారణాలను ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, పెద్దాపూర్ గురుకులంలో నాలుగు నెలల క్రితం ఆరుగురు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, అందులో ఇద్దరు మృతి చెందారని, ఈ ఘటనలు మరవకముందే తాజాగా మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురికావడం శోచనీయమన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రాంగణంలోకి విష సర్పాలు, కీటకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు సైతం అనారోగ్య సమస్యలున్నా, విష కీటకాలు కనిపించినా వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. భవిష్యత్‌లో గురుకులాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, కౌన్సిలర్ గంగాధర్, మాజీ సర్పంచ్ కోరెపు రవి, దారిశెట్టి రాజేశ్, ఒజ్జెల శ్రీనివాస్, కోరెపు వెంకటేశ్, తదితరులున్నారు.

అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కేటీఆర్‌పై పెట్టిన ఈ-ఫార్ములా అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీతో పాటు రైతు భరోసా అందించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నేమూరి నరేశ్, నాయకులు జాజాల జగన్‌రావు, చిన్నారెడ్డి, గణేశ్, చిన్నరాజన్న, రహీం, రాజేశ్, రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మారుతీనగర్, డిసెంబర్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. శుక్రవారం మెట్‌పల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి.. కేవలం బీఆర్ఎస్ పార్టీపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మున్సిపల్ వైస్‌చైర్మన్ చంద్రశేఖరరావు, మాజీ ఎంపీపీ సాయిరెడ్డి, కౌన్సిలర్ పురుషోత్తం, నాయకులు సత్యనారాయణ, మొరపు తేజ, ప్రవీణ్, శ్యాంప్రసాద్, రాజేందర్, రమేశ్ ఉన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన

ధర్మపురి/మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్/కొడిమ్యాల/ కోరుట్ల/మల్యాల/కథలాపూర్, డిసెంబర్ 20: అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పారుపెల్లి రాజమల్లయ్య, చిలుముల లక్ష్మణ్, కార్తీక్, అనంతుల లక్ష్మణ్, శంకర్, సతీశ్ పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని పార్కులో గల అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. మెట్‌పల్లి మండలం వేంపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాల సంఘం సభ్యులు నిరసన తెలిపారు. కొడిమ్యాలలో నాయకులు స్వామి, వెంకటేశంగౌడ్, నారాయణగౌడ్, రాజేందర్, గంగరాజు, రమేశ్, కోరుట్ల పట్టణంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమేశ్వర్, నాయకులు విశ్వనాథం, హనుమంతు, సురేశ్, రాంబాబు, రాధ, భూమయ్య, రాజేశ్, మల్యాల మండల కేంద్రంలో దళిత సంఘం నాయకుడు ముప్పారపు రవీందర్ పాల్గొన్నారు. కథలాపూర్‌లో మాల మహానాడు నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో కోట శంకర్, తలారి మోహన్, కూన శ్రీనివాస్, కడారి స్వామి, బత్తుల నరేశ్, రాధాకృష్ణ, జంగం నరేశ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

యాదవులంతా ఐక్యంగా ఉండాలి

జగిత్యాల రూరల్, డిసెంబర్ 20: జిల్లాలోని యాదవులంతా ఐక్యంగా ఉండాలని యాదవ సంఘం అడహక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. జగిత్యాల మండలం సంఘంపల్లి, హబ్సీపూర్ గ్రామాల్లో శుక్రవారం ఆయన యాదవులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘంపల్లిలో 33 మంది, హబ్సీపూర్‌లో 12 మంది యాదవ సంఘ సభ్యత్వం తీసుకోగా రసీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ముఖ్య సలహాదారు కొల్ముల రమణ, యాదవ సంఘం అడహక్ కమిటీ మండల ఇన్‌చార్జి బైర మహేశ్, కడ మహేశ్, బొడ్డు మహేశ్, యాదవ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 20: జగిత్యాల మండలం బాలపల్లి గ్రామంలో శుక్రవారం కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 120 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. దవాఖాన సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, వైద్యుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, పడిగెల ప్రతాప్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కరుణాకర్, చంద్రశేఖర్, సాయితేజ పాల్గొన్నారు.

కోరుట్ల, డిసెంబర్ 20: పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మేడి విజన్ ఐకేర్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. వైద్యులు 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇక్కడ కంటి వైద్యులు శర్మ, బీపీ సింగ్, శ్రీనివాస్, నాయకులు అనిల్, రాజిరెడ్డి, మురళి, విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సుధాకర్, నర్సయ్య, ప్రకాశ్, భూమయ్య, తదితరులున్నారు.

విద్యార్థికి అభినందన

సారంగాపూర్, డిసెంబర్ 20: రేచపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి శ్రీప్రజ్ఞ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్, కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కాగా, శ్రీప్రజ్ఞను పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామ యువత దీటి సురేశ్, బాస మల్లయ్య, చక్రపు రాజు, పూరెల్ల శ్రీనివాస్, గుజ్జేటి మల్లేశ్, బానోతు శేఖర్, సందుపట్ల మహేశ్, సాతాల్ల రవి, మాజీ వార్డు సభ్యుడు మహేశ్ అభినందించారు.

బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడికి మాజీ మంత్రి పరామర్శ

పెగడపల్లి, డిసెంబర్ 20: బీఆర్ఎస్ ఆరవల్లి గ్రామాధ్యక్షుడు సూత్రపు శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని దవాఖాన వైద్యులకు సూచించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ లక్ష్మణ్ ఉన్నారు.

క్షయపై అవగాహన కల్పించాలి

పెగడపల్లి, డిసెంబర్ 20: పెగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్షయపై వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మండల వైద్యాధికారి నరేశ్ మాట్లాడుతూ, క్షయపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రమణ పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నప్రాసన

రాయికల్, డిసెంబరు 20: ఒడ్డెలింగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం చేశారు. మెడికల్ ఆఫీసర్ కస్తూరి సతీశ్‌కుమార్, సీడీపీవో మమత, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మేడిపల్లి, డిసెంబర్ 20: పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను శుక్రవారం కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. మండలకేంద్రంలోని నర్సరీ, వైకుంఠధామం, డంప్‌యార్డులను సందర్శించారు. నర్సరీలో పిచ్చి మొక్కలను తొలగించి పండ్లు, పూల చెట్లను పెంచాలన్నారు. వైకుంఠధామాల వద్ద పిచ్చి మొక్కలు తొలగించి, పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. డీపీవో రఘువరుణ్, తహసీల్దార్ వసంత, ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో నీరజ తదితరులున్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే క్విజ్ పోటీలు

కథలాపూర్, డిసెంబర్ 20: విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే క్విజ్ పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో లోకిని శ్రీనివాస్ పేర్కొన్నారు. బాల మేధ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చింతకుంట ప్రాథమిక పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో 13 పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్, కిషన్ రావు, రాజయ్య, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మార్గం రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, అంబటి రవి, పరమేశ్వర్, వసంత, రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. M/KA 206 OF 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch. ....Disputant.
AND
Syed Mubasshir & Others .... Opponents.
NOTICE
To,
Opponent No.4. Syed Akheel, S/o. Sd.Sajid, H.No.5-6-209, Mahaboobpura, Jagtial. Prop: Akheel & Bro's (Fruits Commission Agent) Mango Market, Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted 24 JAN 2025 for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. M/KA 190 OF 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch. ....Disputant.
AND
A. Santhosh & Others .... Opponents.
NOTICE
To,
Opponent No.3. Ailneni Ajay Kumar, S/o. Prabhakar Rao, S.G.T., M.P.U.P.S., B.B.Rajpalli, Mdl: Gollapalli, Dist: Jagtial. H.No. 5-201/15/C, Govindpalli, Dist: Jagtial.
Opponent No.8. Varukolu Chandraiah, S/o. Rajamallu, School Asst., Z.P.H.S., Vellulla, Mdl: Metpally, Dist: Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted 24 JAN 2025 for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. 556 OF 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch. ....Disputant.
AND
A. Varaprasad & Others .... Opponents.
NOTICE
To,
Opponent No.2. Bommala Bhaskar, S/o.Devaiah, Sub Engineer, O/o.AE/OP/TSNPDCL., Mallial, Dist: Jagtial. H.No. 1-8, Vill: Poodur, Mdl: Kodimial, Dist:Jagtial.
Opponent No.4. Shaik Sajan, S/o.SK Nabi, Sub Engineer, O/o.AE/OP/TSNPDCL., Kodimial, Dist:Jagtial. H.No.5-25, Opp:Andhra Bank, Kodimial, Dist:Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted 24 JAN 2025 for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT KARIMNAGAR.
ABR No. M/KA 189 OF 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch. ....Disputant.
AND
K. Raja Reddy & Others .... Opponents.
NOTICE
To,
Opponent No. 1. Kuthala Raja Reddy, S/o. Narsaiah, H.No. 3-44, Vill: Ambaripet, Mdl: Kathalapoor, Dist: Jagtial. Prop: Maruthi Cable T.V. Network, Vill: Ambaripet, Mdl: Kathalapoor, Dist:Jagtial.
Opponent No. 2. Vemula Srinivas, S/o. Erra-Gangaram, S.G.T., E.No. 1526896, M.P.P.S., Thandial, Mdl: Kathalapur, Dist: Jagtial. H.No. 3-17, Vill: Ambaripet, Mdl: Kathalapoor, Dist:Jagtial.
Opponent No. 4. Gampa Srikanth, S/o.Satyanarayana, H.No. 3-1-15/1, Jawahar Road, Korutla, Dist: Jagtial. Prop: Food Grains Business, Jagtial Road, Korutla, Dist:Jagtial.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted 24 JAN 2025 for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

కొండగట్టు, ధర్మపురిలో జడ్జి పూజలు

ధర్మపురి/మల్యాల, డిసెంబర్ 20: కొండగట్టు ఆంజనేయస్వామి, ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధానంలో శుక్రవారం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి నీలిమా కుటుంబసమేతంగా పూజలు చేశారు. ఆయా ఆలయాలకు చేరుకున్న జడ్జికి ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో ఆలయ అధికారులు శ్రీనివాస్ స్వామి, చంద్రశేఖర్ స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందజేసి సన్మానించారు. ఇక్కడ ప్రధాన అర్చకులు నంబి శ్రీనివాసాచారి, కఫీందర్, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పేద యువతుల వివాహానికి ఆర్థిక సాయం

సారంగాపూర్, డిసెంబర్ 20: అర్పల్లి గ్రామానికి చెందిన లైశెట్టి రాజన్న-జమున దంపతుల కూతురు లాస్య వివాహానికి గ్రామానికి చెందిన జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు ఎండబెట్ల ప్రసాద్‌తో పాటు మిత్రులు అంకం చంద్రశేఖర్, శనిగరపు మహేశ్, గజెంగి భీమేందర్, మ్యాకల విజయ్, దూలూరి దేవదాసు రూ. 12 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు నరేశ్, బోగ గంగాధర్, రాజన్న, సందుపట్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20: పట్టణంలోని శ్రీరాంనగర్‌కు చెందిన పేరాల గంగాధర్-రాధ దంపతుల కూతురు నిఖిత వివాహానికి శ్రీభక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు రూ. 10 వేల నగదు, పట్టు చీర అందజేశారు. సేవా సమితి వ్యవస్థాపకుడు ఆకుబత్తిని శ్రీనివాస్, సామాజిక సేవకుడు తవుటు రామచంద్రం, చిలుకమారి శ్రీనివాస్, కొక్కుల సుదర్శన్, సంగీత శ్రీనివాస్, కోమాకుల సుదర్శన్, వేముల శంకర్, జోగ మల్లేశం, మాచర్ల శంకర్, దయాకర్, పేరాల రాం, గుండేటి ప్రసాద్ పాల్గొన్నారు.

మారుతీనగర్, డిసెంబర్ 20: పట్టణంలోని శాంతినగర్‌లో నిరుపేద యువతి వివాహానికి శుక్రవారం మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యులు పుస్తెమట్టెలు, పట్టు చీర అందజేశారు. ఇక్కడ ట్రస్టు అధ్యక్షుడు గడ్డం రవిరెడ్డి, చింటూ, కౌన్సిలర్ కిశోర్, తదితరులున్నారు.

ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్ట్

మెట్‌పల్లి, డిసెంబర్ 20: హైదరాబాద్‌లో ఆటో యూనియన్ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా మెట్‌పల్లి పట్టణంలో నవయువ తెలంగాణ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఆటో డ్రైవర్లను శుక్రవారం తెల్లవారు జామున అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు శివలాల్, సంపత్‌గౌడ్, పందిరి సాయిలు, ఎండీ నవాబ్, బుచ్చయ్య, కుడుముల లక్ష్మణ్, వెంకటరమణ, మజీద్ తదితరులున్నారు.

పాట ఆవిష్కరణ

మెట్‌పల్లి, డిసెంబర్ 20: జీఎన్ క్రియేషన్ యూట్యూబ్ చానల్ ఆధ్వర్యంలో రూపొందించిన డీజే ఫోక్ సాంగ్ వీడియోను శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, కౌన్సిలర్లు అంగడి పురుషోత్తం, బంగారుకాళ్ల కిశోర్, లంక గంగాధర్, ఆకుల ప్రవీణ్, మౌనిక, నవీన్, రమేశ్ పాల్గొన్నారు.

బాస్కెట్, నెట్‌బాల్ పోటీలు ప్రారంభం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 20: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో సీఎం కప్ పోటీల్లో భాగంగా శుక్రవారం బాస్కెట్, నెట్‌బాల్ పోటీలను జిల్లా విద్యాధికారి రాము, జిల్లా క్రీడల అధికారి రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పేటా జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్, ఎస్ఎఫ్ కార్యదర్శి నాయక్, పీడీలు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, అజయ్, కోటేశ్వర్, సాగర్, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అసమర్థతతోనే విద్యార్థుల అస్వస్థత

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 20: రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్థత వల్లే గురుకుల పాఠశాలల్లో తరచూ విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. గురుకులాల్లో జరుగుతున్న ఘటనలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, సుఖేందర్‌గౌడ్, మారు జనార్దన్, బొడ్ల రమేశ్, బోగ గంగాధర్, ఇల్లెందుల శ్రీనివాస్, తుకారాంగౌడ్ తదితరులున్నారు.

సీఎం కప్ పోటీలు ప్రారంభం

జగిత్యాల రూరల్, డిసెంబర్ 20: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో సీఎం కప్ పోటీల్లో భాగంగా శుక్రవారం బాస్కెట్‌బాల్, నెట్‌బాల్ పోటీలను డీఈవో రామునాయక్, జిల్లా క్రీడల అధికారి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చదువుతోపాటు క్రీడలు అవసరమన్నారు.

వేలం పాట

కొడిమ్యాల, డిసెంబర్ 20: నల్లగొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో వాహన పార్కింగ్, ఫిబ్రవరిలో నిర్వహించే జాతర ఉత్సవాల్లో పట్టెనామాలు, కోరమీసాలు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు కోసం శుక్రవారం ఆలయ ఈవో ఉడుతల వెంకన్న వేలం పాట నిర్వహించారు. వాహనాల పార్కింగ్ వేలం పాట వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు. పట్టెనామాలు, కోరమీసాలు విక్రయించే హక్కు కోసం లక్షా 71 వేలు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు కోసం రూ. 45 వేలకు దక్కించుకున్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

జగిత్యాల, డిసెంబర్ 20: ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, ఇందుకు అధికారులంతా సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఆయన జిల్లా టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ, పోలీస్, మైనింగ్, అటవీ, రవాణా శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న మండలాల వారీగా వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులంతా సమన్వయంతో పని చేసి ఇసుక అక్రమంగా తరలిస్తున్న వాహనాలను పట్టుకొని సీజ్ చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ బీఎస్ లత మాట్లాడుతూ, జిల్లాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, ఇసుక అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, ఇసుక అక్రమంగా తరలించకుండా పకడ్బందీగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి ఏడీ జై సింగ్, ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, డీఎస్పీలు, ఫారెస్ట్, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడిపల్లి/కథలాపూర్/మల్యాల, డిసెంబర్ 20: మేడిపల్లి మండలం మన్నెగూడెం, దమ్మన్నపేట, దేశాయిపేట, లింగంపేట, గోవిందారం, మోత్కురావుపేట, పసునూర్, రాజలింగంపేట గ్రామాలకు శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, కథలాపూర్ మండలం భూషణరావుపేట, బొమ్మెన, చింతకుంట, సిరికొండ, దూలూర్, తక్కళ్లపెల్లి, పెగ్గెర్ల, ఊట్‌పల్లి గ్రామాలకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ట్రాన్స్‌కో అధికారి దివాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మల్యాల మండలం తాటిపల్లి, లంబాడిపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈఈ దయానంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20: జగిత్యాలలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవీందర్, పూర్ణచందర్, గణేశ్, ఆనంద్, రాజ్‌కుమార్, మధుమోహన్, రాజేశ్, ఇక్బాల్, అజాం ఖాన్, గంగాధర్, ఖాలీక్, ఖాజా ఫక్రొద్దీన్, మోహన్, శ్రీనివాస్, సంతోష్, నాగరాజు, రవి, ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యాబోధన పరిశీలన

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20: జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల మండలం పొరండ్ల, రాయికల్ మండలం తాట్లవాయి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న పాఠశాలల సముదాయ సమావేశాలను డీఈవో కే రాము శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులకు బోధిస్తున్న విధానం, జీవశాస్త్ర భోదన నైపుణ్యాలు, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం పొరండ్ల జడ్పీహెచ్‌ఎస్‌లోని పలు రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు.

బస్టాండ్‌లో నిలిపిన వాహనాలు స్టేషన్‌కు తరలింపు

మల్యాల, డిసెంబర్ 20: మల్యాల ఎక్స్‌రోడ్‌లో గల ఆర్టీసీ బస్టాండ్‌లో పార్కింగ్ చేసిన వాహనాలను ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో పోలీసులు స్టేషన్‌కు తరలించారు. బస్టాండ్‌లో వాహనాలు నిలిపి ఉంచడడంతో ప్రయాణికులు రోడ్డుపై నిల్చొని బస్సులు ఆపడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఐ తెలిపారు.

సీఐ కార్యాలయాన్ని సందర్శించిన డీఎస్పీ

మల్యాల, డిసెంబర్ 20: మల్యాల సీఐ కార్యాలయాన్ని డీఎస్పీ రఘుచందర్ శుక్రవారం సందర్శించారు. కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట సీఐ నీలం రవి, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, తదితరులున్నారు.

గురుకుల విద్యార్థుల డిశ్చార్జి

కోరుట్ల, డిసెంబర్ 20: పాముకాటుకు గురై కోరుట్లలోని ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందిన పెద్దాపూర్ గురుకుల పాఠశాల ఇద్దరు విద్యార్థులు శుక్రవారం డిశ్చార్జి అయ్యారు. కోరుట్లలోని కేశవ దవాఖానలో యశ్విత్, న్యూ లైఫ్ దవాఖానలో అఖిల్ చికిత్స పొందారు. విద్యార్థుల ఆరోగ్యం కుదుటపడడంతో వైద్యులు డిశ్చార్జి చేశారు.

న్యాయం చేయండి సారూ..!

డీఎస్పీ కార్యాలయం ఎదుట కూర్చున్న గంగమల్లవ్వ

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 20: కొడుకు చనిపోయిండు, కోడలు ఇంట్లోంచి వెల్లగొట్టింది న్యాయం చేయండంటూ ఓ వృద్ధురాలు జగిత్యాల డీఎస్పీ కార్యాలయానికి చేరుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన భూపెల్లి గంగమల్లవ్వ భర్త మృతిచెందాడు. ఉన్న ఆస్తిని ముగ్గురు కొడుకులకు పంచిచ్చానని, తనను సాదేందుకు చిన్నకొడుకుకు కొంత ఎక్కువ ఆస్తి ఇచ్చినట్లు తెలిపింది. చిన్న కొడుకు ఇటీవల మృతిచెందగా, కోడలు తనకు తిండిపెట్టడంలేదని, ఇంట్లోంచి బయటకు గెంటివేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయాలని గంగమల్లవ్వ డీఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించింది.

సమగ్ర శిక్షా ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన

జగిత్యాల, డిసెంబర్ 20: రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని జగిత్యాల కలెక్టరేట్ ఎదుట జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన దీక్ష శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరింది. కాగా, సమగ్ర శిక్షా ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి కుడుకల రవీందర్, చిట్యాల రవి, ఫారుక్, శ్రీనివాస్, కేజీబీవీ పాఠశాల ప్రత్యేకాధికారులు శోభా రాణి, లావణ్య పాల్గొన్నారు.

వెటర్నరీ ఉద్యోగులతో సమీక్ష

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20: జిల్లా కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పని చేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, పారావెట్‌లతో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.ఎల్.మనోహర్, సహాయ సంచాలకుడు డాక్టర్ బోనగిరి నరేశ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో శాఖా పరమైన వివిధ కార్యక్రమాలపై చర్చించారు.

పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచాలి

మెట్‌పల్లి రూరల్, డిసెంబర్ 20: పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించి, పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. వరుస సంఘటనల నేపథ్యంలో శుక్రవారం పెద్దాపూర్ గురుకులంలో చేపడుతున్న పారిశుధ్య పనులను ఆయన తనిఖీ చేశారు. పాతకాలం నాటి చింతచెట్ల నరికివేత, గుంతల పూడ్చివేత వంటి పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే, ఆవరణలోని గుంతలను పూడ్చి, పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఉంటే ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. కలెక్టర్ వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీపీవో రఘువరన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, తదితరులున్నారు.

ఆత్మవిశ్వాసంతో ఒత్తిడి దూరం

మారుతీనగర్, డిసెంబర్ 20: ఆత్మవిశ్వాసంతో ఒత్తిడిని దూరం చేసుకోవాలని జగిత్యాల హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ధ్యాన శిక్షకుడు మంచాల కిషన్ విద్యార్థులకు సూచించారు. మెట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ధ్యాన శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆవాస భవన నిర్మాణానికి ఆర్థిక సాయం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20: జగిత్యాలలో వాల్మీకి ఆవాసం నూతన భవన నిర్మాణానికి ఎస్‌కేఎన్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ. 51,000 అందజేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్ర నర్సయ్య, పరందాము, కౌన్సిలర్ కూసరి అనిల్, ఆవాస కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జిడిగె పురుషోత్తం, మదన్‌మోహన్ రావు, సభ్యులు డాక్టర్ శంకర్, సిరిపురం శ్రీనివాస్, అశోక్‌రావు, సంపూర్ణాచారి, సురేశ్, వెంకటేశ్వరరావు, మధుకర్, మల్లేశం పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఏవోఐ ఆవిర్భావ దినోత్సవం

జగిత్యాల, డిసెంబర్ 20: జగిత్యాలలోని ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. సంఘం జగిత్యాల శాఖ అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రేగొండ లక్ష్మీకాంతం, మహంకాళి ప్రభాకర్, ఏనుగు గంగారెడ్డి, చుక్క గంగారెడ్డి, రౌతు నర్సయ్య, తాటిపెల్లి రాజిరెడ్డి, గొల్లపల్లి రాజేశం, చిలుక లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శుక్రవారం ఆమె సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు తమకు ఇష్టమైన క్రీడలను ఎంచుకొని నైపుణ్యాన్ని సాధించాలన్నారు. డిప్యూటీ ఎస్‌వో రవికుమార్, పీటీలు చెట్‌పల్లి సుధాకర్, విష్ణు ప్రసాద్, అజయ్, కృష్ణప్రసాద్, కోటేశ్, వేణు, శశి, విజ్ఞాన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్ఎంకు వినతి

కొడిమ్యాల, డిసెంబర్ 20: వేములవాడ నుంచి చెప్యాల మీదుగా కొడిమ్యాల, పూడూర్ జగిత్యాల వైపు బస్సులు నడపాలని చెప్యాల మాజీ సర్పంచ్ అక్కపల్లి రాజేశం శుక్రవారం ఆర్టీసీ కరీంనగర్ ఆర్ఎంకు వినతి పత్రం అందజేశారు. పూడూర్ నుంచి బస్సులు నడపకపోవడంతో కొడిమ్యాలతో పాటు ఇతర గ్రామాల ప్రయాణికులు కరీంనగర్‌కు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నట్లు విన్నవించారు.